17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 23 మార్చి 2024 | పేజీలు 11

### కదిరి టిడిపి ఇన్చార్జ్ కందికుంటకు

# బిగ్ రిలీఫ్

- కందికుంట పై నమోదైన రెండు కేసులు తెలంగాణ హైకోర్టు కొట్టివేత
- కడిగిన ముత్యంలా కందికుంట
- తీర్పు విమర్శ కులకు చెంప పెట్టు అండగా నిలబడిన అధినేత చంద్రబాబుకు ధన్యవాదాలు
- మీడియాతో టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి టిడిపి నియో జకవర్గ ఇన్చార్జ్, కందికుంట వెంక టప్రసాద్ పై సిబిఐ గతంలో నమోదు చేసిన రెండు కేసులు, శిక్షను రద్దు చేస్తూ శుక్ర వారం తెలంగాణ హైకోర్టు కే లక్ష్మణ్ బెంచ్ తీర్పు వెల్ల డించడంపై మాజీ ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ తోపాటు టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్రంలో గతం లో ఓ కేసులో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పై రాజకీయాల లోకి రాక మునుపు గత రెండు దశాబ్దాలు క్రితం నమొదైనటు వంటి రెండు కేసుల్లో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయ మూర్తి లక్ష్మణ్ రావు ఆ కేసుల్లో కందికుంట ను నిర్దోషిగా పేర్కొంటూ శుక్రవారం కేసును కొట్టేశారు. దీంతో ఆయనను రాజకీయాలలో ఎదుర్కొనలేక తమ పబ్బం గడుపు కొనేందుకు నిత్యము ఆ కేసులను బూచిగా చూపిస్తూ కందికుంట ను నిత్యం విమర్శలు

మిగతా 2లో




### రిలయన్స్మార్ట్లో

# దోపిడీకుట్ర భగ్నం

- ముగ్గురిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న అనంతపురం వన్ టౌన్ పోలీసులు..
- మూడు వేట కొడవళ్లు, ఆటో, ఇనుపరాడ్ స్వాధీనం
- రిలయన్స్ మార్ట్తో పాటు హౌసింగ్ బోర్డులోని ఓ వర్తకుల ఇంట్లో దొంగతనం చేయాలని కుట్ర పన్ని రెక్కీ నిర్వహించిన ముఠా
- మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని భాగ్యనగర్కు చెందిన గుజ్జల రుషింగులు, హమాలీ కాలనీకి చెందిన రాగిరి శ్రీనివాసులు, సెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చెందిన గొల్ల చంటి.ప్రస్తుతం అరెస్టయిన గుజ్జల రుశ్యింగులు గతంలో గుజరి, సిల్వర్ సామాన్ల వ్యాపారం చేసేవాడు. ఆ వ్యాపారంలో సుమారు రూ. 7 లక్షల వరకు అప్పులు అయ్యాయి. ఆ అప్పులు తీర్చేం దుకు తనకు దూరపు బంధువు అయిన స్థానిక రిలయన్స్ మార్ట్లో పనిచేసే రాగిరి శ్రీనివాసులు, కళ్యాణదుర్గంకు చెందిన చంటిలను సంప్రదించాడు. వీరితో కలసి రిలయన్స్ మార్ట్లో దోపిడి చేయాలని భావించి పథకం రచించాడు. రిలయన్స్ మాల్ నుండి రోజు సుమారు రూ. 25 -30 లక్షలు కలెక్షన్ డబ్బులు మేనేజర్ బ్యాంకుకు తీసుకెళు తుంటాడని మేనేజర్ ను అడ్డగించి డబ్బులు దోపిడి చేయవచ్చని భావించారు. ఈ పథకం కోసం రెక్కీ కూడా చేశారు. దీంతో పాటు మరో రాబరీకి వ్యూహరచన చేశారు. స్థానిక హౌసింగు బోర్డులోని వర్తకుల ఇంట్లో దోపిడీ చేయాలని పథకం పన్నారు. ఆ ఇంట్లో వృద్ధురాలు, కూతురు, బాలుడు ఉంటా రని.. సులువుగా దోపిడీ చేయచ్చని భావించారు. దోపిడీ చేసే క్రమంలో అడ్డువస్తే చంపేయాలని కూడా అనుకున్నా రు. గుజ్జల రుశ్యింగులు పై

మిగతా 02



### సింహ వాహనంపై

# శ్రీవారు

**కదిరి, మేజర్ న్యూస్:** శ్రీమత్ లక్ష్మీనరసిం హస్వామి ఉత్సవాలలో భాగంగా శు క్రవారం రాత్రి స్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనం కల్పిం చారు. స్వామి వారికి పూజలు, అభి షేకా లు నిర్వహించిన అనంతరం సింహ వాహనంపై శ్రీవారు ఆ శీనుల య్యారు. నిత్య కైంకర్యా లను పూర్తి చేసిన అనం తరం శ్రీవారిని మండపో త్సవానికి ఆలయ రుత్వికులు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారిని తిరుమాడ వీధులలో ఊరే గింపు నిర్వహించారు. క్రూరత్వానికి ప్రతిరూ పంగా ఉన్న సింహం బ్రహ్మోత్సవాల్లో శ్రీవారికి వాహనంగా సమకూర్చడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు వివరించారు. ఉత్సవానికి ఉభయ దారులుగా లక్ష్మీదేవి, వీరయ్య, రుక్మిణమ్మ, నిర్మలమ్మ, నరసయ్య, నిరంజన్, విజయ లక్ష్మిలు వ్యవహరిం చారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సందర్భంగా కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ సీఐ పుల్లయ్య, ఎస్సైలు, పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.



### తాగునీటి కోసం

## మొదలైన కష్టాలు

బిందెడు తాగు నీటి కోసం పడి గాపులు

కార్యాలయం దరిదాపులకు రాని సర్పంచ్

02

### రాజకీయ ప్రచార ప్రకటనలకు

# ముందస్తు అనుమతి తప్పనిసరి

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురిత మయ్యే, ప్రసారమయ్యే రాజకీ య ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుం దని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుం టుందన్నారు.రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ

మిగతా 2లో

### జగనన్నకు మద్దతుగా

# నిలవాలని పిలుపు

ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి, మేజర్ న్యూస్ :** నిరుపేదల అభివృద్ధి, భవిష్యత్తుతోపాటు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగనన్నకు మద్దతు తెలుపుతూ ఆయనకు అండగా నిలబడాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. శు క్రవారం కదిరి రూరల్ మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచా యతీ మల్లయ్యగా రిపల్లి, మల్లయ్యగారి పల్లి తాండ, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమ అందుకున్న గ్రామాలలోని ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రెండవసారి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నార న్నారు. జగనన్న అందించిన పథకాలతో తామంతా సంతృప్తిగా ఉన్నామని తెలుపు తూ ఫ్యాన్ గుర్తుకే మా ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో మరోసారి జతకట్టి పేదలను మోసం చేయడానికి వస్తున్న అభివృద్ధి నిరోధకులు అయిన ప్రధాని మోడి, చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లకు అవకాశం ఇవ్వకూడదన్నారు. నిరుపేదల బతుకులు మారాలన్నా, సంక్షేమం కొనసాగాలన్నా జగనన్నే మళ్ళీ రావా లన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు



మిగతా 2లో

### గ్రామాలు అభివృద్ధి చెందాలంటే

# బాబు రావాలి

జేసీ అస్మిత్ రెడ్డి

బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి అంటూపెద్దపప్పూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జేసి అస్మిత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పురవీధుల్లో పర్యటిస్తూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి



తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం"లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువు తున్నా వారందరికీ ప్రతీ యేటా రూ.15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.కల్పించటం జరుగుతుందని మహిళకు వివరించారు. అదే విధంగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతి యేటా రూ.20 వేలు ఆర్థిక సహాయం, యువగ ళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు,

మిగతా 03

రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం )
6.32 ( శనివారం )
సహరీ ( ఉదయం )
5.05 ( ఆదివారం )

## టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన బండారు శ్రావణి శ్రీ



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కురుబ కుమార్, మరణించడంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలోకి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించిన శింగనమల నియోజకవర్గం టిడిపి, జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ, ఈ కార్యక్రమంలో నాయకులు దేగల కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ చిదంబరి దొర, చిదానంద నాయుడు, కాయల రమణ యాదవ్ , గుర్రం లక్ష్మీనారాయణ, ఫక్రుద్దీన్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు.

వార్తాపత్రికలలో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్- పత్రికలలోను ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందన్నారు.

అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు.ఈ విషయాన్ని అన్ని ప్రసారమాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

## తాగునీటి కోసం మొదలైన కష్టాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వేసవికాలం మొదలైన పేద మధ్యతరగతి ప్రజలకు త్రాగునీటి కష్టాలు మొదలవుతాయి పర్యట ఇది సెరా మామూలుగానే ఉంటుంది. కానీ పంచాయతీ అధికారులు ముందస్తుగా చీరలు తీసుకోవడంలో విఫలం చెందారు. తమ సమస్యల తీరుస్తారని ఎంతో నమ్మకంతో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ని ఎన్నుకున్నారు కానీ ప్రజా సమస్యలు ఏవి పట్టనట్టు సొంత ఇంటికి పరిమితమ య్యారు. అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం వలన కొళాయి నీరు ఎప్పుడు వస్తాయో ఏ టయానికి వస్తాయో తెలియక పని పాట మానేసి ప్రజలు కొళాయి దగ్గరే వేచి చూడాల్సి పరిస్థితి ఏర్పడింది. స్థానిక బస్టాండ్ ఏరియా నందు నీరు సరిగా పంపిణీ కాకపోవడం వలన సమయానికి రాకపోవడం వలన ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని వాపోయారు. కనేకల్ మేజర్ పంచాయతీ నందు నీరు పంపిణీ చేసే మోటర్ కాలిపోయిందంటే వారం రోజులు తాగే నీరు బంద్ ఇంత పెద్ద పంచాయతీలో అదనంగా ఒక మోటర్ కూడా లేకపోవడం పంచాయతి అధికారుల తీరుకు అద్దం పడుతుంది ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వేసవిలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## మారమ్మ గుడి చెక్ పోస్ట్ వద్ద రూ.1,50,000లు నగదు స్వాధీనం

### సీఐ శ్రీనివాసులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పరిధిలోని గాలి మారమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.1,50,000లు ఏలాంటి బిల్లలు లేకుండా నగదును తరలిస్తుండగా అతని వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా రాయదుర్గం పరిధిలోని గాలి మారమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వద్ద బొమ్మనహాళ్ గ్రామానికి చెందిన కురుబ పాండు అనే వ్యక్తి 1,50,000 నగదు తీసుకెళ్తుండగా, ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు, రూ.1,50,000 లను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం పెద్దమనుషుల సమక్షంలో ఎస్ ఎస్ పి టీం వారు పంచనామ నిర్వహించి నగదును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## చేతిపై పవన్ కళ్యాణ్ పచ్చబొట్టు

### నిస్వార్థ అభిమానానికి నిదర్శనం గుంతకల్లు పట్టణ వీర మహిళ ఈరమ్మ

### గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్పై తన అంతులేని అభిమానాన్ని చాటుతూ గుంతకల్లు పట్టణ వీర మహిళ ఈరమ్మ జనసేనానీ టాటూ తన చేతి మీద ముద్రించుకుంది. ఈ విషయాన్ని గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠకు చూయిస్తూ తన ఆనందాన్ని పంచుకుంది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ వీరమహిళ ఈరమ్మ కు కళ్యాణ్ పై గుండెల్లో గూడు కట్టుకున్న తన అభిమానాన్ని చేతిపై శాశ్వతంగా పచ్చబొట్టు వేసుకోవడాన్ని చూస్తుంటే గర్వంగా ఉందని, రాష్ట్రంలోనే కాదు దేశంలోనే నిస్వార్థమైన, నిజాయితీ నాయకుడు కళ్యాణ్ అని ప్రపంచంలో ఏ నాయకుడు చేయని పని సుమారు 3000 వేల ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు అండగా ఉంటూ ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ అలా 30 కోట్లు దానం చేసిన అభినవ కర్ణుడు కళ్యాణ్ అన్నారు. అంతేకాకుండా ఎంతోమంది, యువతి యువకులను సామాజిక బాధ్యతతో రాజకీయాల పట్ల ఆకర్షితులను చేసిన ఏకైక వ్యక్తి జనసేనాని అని, అందువల్లే ఆయనకు అభిమానులు ఉండరు, అందరూ భక్తులే ఉంటారు అనడానికి 100% నిదర్శనం మా గుంతకల్లు వీర మహిళ ఈరమ్మ అని కొనియాడారు.

## బసవేశ్వర స్వామి దేవాలయానికి రమేష్ రాయల్.. మధు రాయల్ వితరణ..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం పాతూరు సుప్రసిద్ధ బసవేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం ఆలయ కమిటీ చైర్మన్ సాంబశివుడు విజ్ఞప్తితో ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, రాయలసీమ బలిజ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు తుండపునాటి రమేష్ రాయల్, 40వ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మి భర్త డాక్టర్ నల్లబోలు మధుసూదన్ చెరో 30 వేల చొప్పున మొత్తం రూ 60 వేలు ఆర్థిక వితరణ గావించారు. శుక్రవారం దేవాలయానికి వెళ్లి ఇందుకు సంబంధించిన నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ షెడ్ నిర్మాణానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ సాంబశివుడు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన రమేష్ రాయల్, మధు రాయల్ లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బసవరాజు, సంతోష్, బోయ రవి, సుధాకర్, సుదర్శన్, మణికంఠ, రేవంత్, దినేష్, దాసరి వేణు, నాని, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్మార్ట్లో దోపిడీకుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి

పామిడి, పెనుకొండ, గుత్తి మరియు రాప్తాడు పోలీసు స్టేషన్ లలో డెకాయిటీ కేసులు అనంతపురము పోలీసు స్టేషన్ లో ఒక మర్డర్ కేసు వున్నవి. గొల్ల చంటి పైన మూడు దొంగతనము కేసులు కలవు. **అరెస్టు ఇలా:** జిల్లా స్పెషల్ బ్రాంచి నుండి సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఈ రెండు కుట్రలను భగ్నం చేయాలని ఆదేశించారు. దీంతో డీఎస్పీ. వీరరాఘవ రెడ్డి పర్యవేక్షణలో అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా వేశారు. సూపర్ స్పెషాలటీ హాస్పిటల్ సర్కిల్ వద్ద నిందితులను అరెస్టు చేసి వారి నుండి మూడు వేటకొడవండ్లు, ఐరన్ రాడ్ , ఆటో స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే డయల్- 100 లేదా తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం చేర వేయాలన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు 87మంది విద్యార్థులు గైర్హాజరు

### - ఎంఈఓ మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని శుక్రవారం జరిగిన మ్యాథ్స్ పరీక్షలకు 87 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో మూడు కేంద్రాలలో 607మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 520 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 87 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం నాగసముద్రం వాస్తవ్యులైన మిడుతూరు గురుపాదమ్మ మరియు తిప్పన్నల ఆహ్వానం మేరకు వారి కుమారుడు ప్రదీప్ మరియు ప్రశాంతి వివాహ మహోత్సవ కార్యక్రమానికి అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కదిరప్ప, రవి, ధన, రమేష్, రామయ్య, ఓలప్ప, ధనుంజయ, మునుస్వామి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి టిడిపి ఇన్చార్జ్ కందికుంటకు బిగ్ రిలీఫ్

మొదటి పేజీ తరువాయి



చేస్తూ ప్రజలలో ఆయ నకున్న ఆదరణను తగ్గించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయాల్లో లబ్ధి పొందాలనే తపనతో అసత్యాలు వెళ్లవేసి రాజకీయ ప్రత్యర్థులు, విమర్శకు లకు అసత్యాలు వల్లేవేసే నోర్లకు కోర్టు తీర్పు కళ్లెం వేసిం దన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవు తున్నాయి.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దమ్ము ధైర్య ముంటే ఆయన పైన నమోదైన కేసులను త్వరితగతిన పరిష్క రించాలని కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టు లలో అప్పీల్ చేసే దమ్ముందా అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సవాల్ విసి రారు. తనపై నమోదైన రెండు కేసులను త్వర గా పరిష్కారం చేయా లని కోర్టులో అప్పీల్ చేశానని అందులో భాగంగా తెలంగాణ హైకోర్టు రెండు కేసులను డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువరించడం హర్షించదగ విషయం అన్నారు. నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలం పాటు రాజకీయ ప్రత్యర్థులు తనపై ఇష్టానుసారంగా లేనిపోని అబండాలు మోపి దొంగగా చిత్రీక రించారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో రాజకీయ నాయకుడిగా విలువలతో నిజాయితీతో బతుకుతున్నానని ఈ విషయం గుర్తుంచు కుంటే మంచిదని హితువు పలికారు. తనను తాను కడిగిన ముత్యంనని నిరూపిం చుకోవడానికి రెచ్చగొట్టిన ప్రత్యర్థులకు ధన్యవాదాలు అని ఆయన తెలిపారు. తన కు సవాల్ విసిరిన వైకాపా నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్న ఇదే సవాల్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి విసరాలని వైసిపి నాయకుల కు హితువు పలికారు. సొంత చెల్లెలు జగన్మోహన్ రెడ్డి వ్యవహరి స్తున్న తీరు పట్ల వ్యతిరేకిస్తూ ఇష్టానుసారంగా తిడు తున్నారని ఈ విష యం గుర్తించుకుంటే బాగుంటుందన్నారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉందని అధినేత చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

## జగనన్నకు మద్దతుగా నిలవాలని పిలుపు

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ కృషి చేయా లని విజ్ఞప్తి చేస్తు న్నాను. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి రాధా కృష్ణ నాయక్, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచ్ ఇర్షాద్, ఎంపీ టీసీలు, సర్పంచులు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 11మంది పేకాట రాయుళ్ల అరెస్ట్..

### రూ.11050లు నగదు స్వాధీనం - ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత హడగిలి గ్రామ శివారులో 11 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాలు మేరకు మండల పరిధిలోని పాత హడగిలి గ్రామంలో గత కొద్దిరోజులుగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం సేకరించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బృందం శుక్రవారం ఉదయం పేకాట స్థావరానికి వెళ్లి 11 మందిని పేకాట రాయల్ ని పట్టుకొని, వారి నుండి నగదు 11050 రూపాయలు స్వాధీనం చేసుకుని, వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరందరూ పాత హడగిలి గ్రామానికి చెందినవారుగా ఎస్సై తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

### ఒకరు అరెస్టు.. ద్విచక్ర వాహనం స్వాధీనం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో తనిఖీ చేయగా దుద్దేకుంట గ్రామానికి చెందిన హరిజన చెన్నప్ప ద్విచక్ర వాహనంలో కర్ణాటక టెట్రా ప్యాకెట్లను అమ్ముతుండగా తనిఖీ చేయగా అతను వద్దనుండి కర్ణాటక రాష్ట్రం చెందిన 15 హైవార్డ్స్ టెట్రా ప్యాకెట్లను మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి రిమాండ్ పంపడమైనది. ముద్దాయి పైన బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో నందు మరియు కళ్యాణ దుర్గం సెబ్ పోలీస్ స్టేషన్ నందు గతంలో ఎక్సైజ్ కేసులు కలవని ఎస్సై శివ తెలిపారు.

### టిడిపి అధికారంలోకి
## వస్తే ప్రజలకు మేలు జరుగుతుంది

### - ఎంపిటిసి మొండి మల్లికార్జున

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో టిడిపి ఎంపిటిసి మొండి మల్లికార్జున ఆధ్వర్యంలోటిడిపి మేనిఫెస్టో బ్రోచర్లను ప్రతి ఇంటికి వెళ్లి ఇస్తూ మేనిఫెస్టో వివరించారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపిటిసి మొండి మల్లికార్జున మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన



వలన చాలా కష్టాలు పడ్డారని, రైతులకు ఎలాంటి లాభం లేక వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పాతాళానికి తొక్కారని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. తెలుగుదేశం మేనిఫెస్టో వల్ల రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఉద్యోగస్తులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులను రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి, మరొకసారి రాయదుర్గాన్ని అభివృద్ధిని చేసుకోవాలని, ఆయన సోమలాపురం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలకు రైతులకు అన్ని పార్టీల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన ప్రజలకు మేనిఫెస్టో బ్రోచర్లు ఇస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు అంగడి రాజశేఖర్, గంగాధర, మల్లప్ప, ముక్కన్న, వన్నూరా, శంకర్ మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి వైఎస్సార్సీపీ పెద్ద పీట

### శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు.

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గత టీడీపీ పరిపాలనలో ప్రజలకు చేసింది శూన్యం అని వీరాంజ నేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జనచైతన్య నగర్, ఎల్బీ కాలనీ, ఏబీ బర్ధన్ కాలనీలలో పార్టీ నాయకులతో కలసి ఆయన పర్యటించారు.ఇంటింటికి వెళ్లి



ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. టిడిపి పార్టీ పొత్తులతో ప్రజలను మోసం చేయడానికి వస్తుందని మంచి చేసిన జగనన్న ప్రభుత్వానికి మద్దతు తెలిపి "ఫ్యాన్ " గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. వీరాంజనే యులు మాట్లాడుతూ.. గత టిడిపి పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేకపోవడంతో జగనన్న ప్రభుత్వం మీద ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్, టిడిపి పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. వైఎస్ఆర్సిపి అధికారం చేపట్టినప్పటి నుంచి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఐదేళ్ల పాలనలో మీకు మంచి జరిగింటే ఓటు వేయండి అని అడిగిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అనే విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపిని ప్రజలు ఓడించి, వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తక్షణ చికిత్సతో వడదెబ్బకు ఉపశమనం..
## నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రాణాపాయం

### వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వడదెబ్బ సోకిన బాధితులు సకాలంలో చికిత్స తీసుకుంటే ఉపశమనం పొందుతారని, అలాకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రాణాపాయం తప్పదని వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్, ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండలో ఎక్కువ తిరగడం, నీరు సక్రమంగా తీసుకోకపోవడం వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి, శరీరంలో నీటి శాతం తగ్గి వడదెబ్బకు బాధితులు అవుతారని, బాధితులు సకాలంలో అవసరమైన ప్రాథమిక చికిత్స తీసుకుంటే మేలని సూచించారు. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ నుంచి తమకు తాము రక్షణ పొందవచ్చని చెప్పారు. ప్రజలు తమ పనులను 10 గంటల లోపు ముగించుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో తల పైన రుమాలు, టోపీ ధరించాలని, తెల్లటి వదులుగా ఉన్న నూలు వస్త్రాలను ధరించడం తెలిపారు. గంట లేదా అరగంటకు ఒకసారి ఒక గ్లాసు మంచినీరు తాగాలని దిశా నిర్దేశం చేశారు. ఒకవేళ ఎవరికైనా వడదెబ్బ సోకితే వారిని వెంటనే నీడ ప్రాంతానికి తరలించి గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తడి గుడ్డను ఐస్ వాటర్లో నుంచి శరీర మంతా తుడవాలని, ఒకవేళ వ్యక్తి స్పృహ కోల్పోయినట్ల యితే ఎటు వంటి ద్రావణాన్ని త్రాగిం చరాదని వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ ప్రభావంతో శరీరంలో నీటి శాతం తగ్గిపోయి అవయవాలు పాడైపోయే అవకాశం ఉందని, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రంలో ఓ ఆర్ ఎస్ పాకెట్లు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక లీటరు నీటిలో ఒక ఓఆర్ఎస్ పాకెట్ ను కరిగించి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని బాధితులు తాగాలని సూచించారు. లేదంటే చిటికెడు ఉప్పు చక్కెర కరిగించి ఆ నీటిని సేవించినట్లయితే శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి పొందే అవకాశం ఉందని దీంతో ప్రాణాపాయం తప్పుతుందని అవగాహన కల్పించారు. వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎం పి హెచ్ ఈ ఓ గోవిందు, ఏఎన్ఎం నీలావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యర్రగుంట్లలో దారుణం

### -బంగారు నగదు కోసం వృద్ధురాలిని హతమార్చిన తండ్రి కొడుకులు

### -ముక్కలు ముక్కలుగా కోసి పెనకచర్ల డాం సమీపంలో పడేసిన వైనం





**అనంతపురం క్రైం/గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల డ్యాం వద్ద యర్రగుంట్ల కు చెందిన వృద్ధురాలిని అత్యంత దారుణంగా హతమార్చి ముక్కలు ముక్కలుగా కోసి పడేసిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఆలస్యంగా ఘటన వెలుగు చూసిందని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గార్లదిన్నె మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఓబులమ్మ (86) అనే వృద్ధురాలు తన కుమారుడి వరుసైన రవి కి చెందిన వ్యవసాయ పొలాలను చూసుకుంటూ గ్రామంలోనే ఉంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో ఆమె గత కొన్నేళ్లుగా స్థానికులతో ఆమెకు లావాదేవీలు ఉన్నాయి. తమ తోటి వారే కావడంతో వారికి ఆర్థికంగా ఆదుకోవడం ఎవరైనా శుభకార్యాలకు వెళ్తానంటే తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను సైతం వారికి అందించి వారికి చేదోడు వాదోడుగా ఉండేది. ఈ క్రమంలో తమ వ్యవసాయ పొలానికి సమీపంలో ఉన్న కృష్ణమూర్తి అనే వ్యక్తి ఆమెకు చేతి బదులు కింద రెండు లక్షల మేర డబ్బులు తీసుకున్నాడు. ఒక నెల క్రితం తమ సమీప బంధువు వివాహం ఉందని వృద్ధురాలి వద్ద ఉన్న ఏడు తులాల బంగారాన్ని తీసుకున్నాడు. బంగారం నగదు తీసుకొని రోజులు గడుస్తున్న నేపథ్యంలో ఆమె కృష్ణమూర్తి పై ఒత్తిడి చేసింది. దీంతో అతనిని అనేకమార్లు హెచ్చరించింది. ఈనెల 20వ తేదీన అతనికి వందల సంఖ్యలో ఫోన్ చేసింది. 21వ తేదీన కూడా అతనికి పలుమార్లు ఫోన్ చేయగా అతను సమాధానం చెప్పలేదు. దీంతో ఆమె గురువారం ఉదయం కృష్ణమూర్తి అతని వ్యవసాయ పొలంలో ఉన్నాడని తెలుసుకొని వ్యవసాయ పొలానికి వెళ్ళింది. అతను తన ఇద్దరు కుమారులు భరత్, లోకనాథ్ లతో కలిసి ఆమెను హతమార్చేందుకు పథకం రచించాడు. ఎవరూలేని ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెను హతమార్చాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు అత్యంత కిరాతకంగా ముక్కలు ముక్కలుగా నరికేశాడు. వాటిలో భాగంగా తలను వేరు మొండెం, కాళ్లు చేతులు తొడలు వేరువేరుగా చేసి వాటిని గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల డాం సమీపంలో నీరు ప్రవహించే కాలువలో అక్కడక్కడ చెల్లాచెదురుగా పడవేశాడు. దీంతో శుక్రవారం ఉదయం పశువుల కాపరులు తమ పశువులను మేపుకునేందుకు వెళ్లగా, పశువులు మేత తినకుండా భయభ్రాం తులకు గురవుతున్న విషయాన్ని అక్కడే దుర్వాసన వెదజల్లుతుం డడంతో పశువుల కాపరులు సమాచారాన్ని పోలీసులకు అందజేశా రు. మృతదేహం గురించి ఆరా తీశారు. మృతి చెందినది ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన వృద్ధురాలు ఓబులమ్మ అని గుర్తించారు. ఆమెను అదే గ్రామానికి చెందిన కృష్ణమూర్తి తన ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లినట్లు స్థానికుల ద్వారా సమాచారాన్ని పోలీసులు కనుగొన్నా రు. దీంతో ఈ అంశానికి సంబంధించి వారిని అనుమానితులుగా పోలీస్ స్టేషన్కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆమె వద్ద ఉన్న బంగారు, నగదు తిరిగి ఇవ్వకుండా ఉండేందుకు దుర్మార్గులు దారుణానికి ఒడిగట్టారని వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అందరితో సఖ్యతగా ఎంతో ఉన్నతంగా ఉండే వృద్ధురాలు ఓబులమ్మ అత్యంత దారుణంగా హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి

మొదటి పేజీ తరువాయి

ఇంటింటికి మంచి నీరు పథకం ద్వారా ప్రతీ ఇంటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్న తోనే సాధ్యం అని రాష్ట్రంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు. కార్యకర్తలు,జేసీ అభిమానులు, గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాలను అనంతపూర్ సబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, డి హీరేహాళ్ సివిల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బృందం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వాహనాలలో, మద్యం, డబ్బులు, తదితర వస్తువులను తరలించకుండగా పకడ్బంధిగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు సబ్ డిప్యూటీ కమిషనర్, ఎస్సై తెలిపారు. వాహనా లలో అధిక మొత్తంలో డబ్బును, మద్యం ను తరలిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని వాహనదారులకు ఎస్సై హెచ్చరించారు.

# టీడీపీని గెలిపించండి..

### రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వండి

### అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పురోభివృద్ధికి దోహదపడే విధంగా టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని, అదేవిధంగా కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యేగా అమిలినేని సురేంద్రబాబును గెలిపించాలని కుటుంబ సభ్యులు అమిలినేని సోదరి రాధా, మాధవి సోదరుడు ఎర్ర స్వామి వారి కుటుంబ సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ నియోజకవర్గంలోని శెట్టూరు మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా విస్తృత పర్యటన చేస్తూ ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటిమిని గెలిపించి ప్రజాసంక్షేమాన్ని ఆశించే ప్రతి ఒక్కరూ పార్టీ కోసం సైనికుల ముందుకు వచ్చి పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులతో పాటు చిత్తూరు మండల పార్టీ అధ్యక్షులు టిఆర్ తిప్పేస్వామి, మాజీ పార్టీ అధ్యక్షులు గురు ప్రసాద్, రామరాజు, నగేష్, మాజీ ఎంపీపీ చిత్తప్ప, జనసేన పార్టీ కళ్యాణదుర్గం ఇంచార్జ్ బాల్యం రాజేష్, మాజీ సర్పంచులు, చెన్నారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హనుమంత రాయుడు, రవి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అనంతలో శృంగేరి పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతీ

### అనుగ్రహ భాషణం చేసిన స్వామి వారు..



**అనంతపురం విద్య,మేజర్ న్యూస్:** శ్రీ శారదాంబ మాత ప్రేరణ ద్వారానే అనంతకు రావడం జరిగిందని శ్రీ శృంగేరి పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతీ అన్నారు. శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకరమఠం నందు శారదాంబ పంచలోహ విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని అనంతకు రావడం జరిగింది. స్వామివారిని వేద పండితులు వేదమంత్రోత్సవాలనాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.. అనంతరం స్వామి భక్త గణపతి ఆలయాన్ని దర్శించారు. ఆలయ ప్రాంగణంలోని మండపంలో స్వామివారి ఆశీనులై అనుగ్రహ భాషణం చేశారు. సనాతన ధర్మాన్ని హైందవ సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి ధర్మం. మా గురువుగారు శ్రీ విజయేంద్ర భారతి స్వామి అనంత లోని శంకరమఠంలో శ్రీ శారదాంబ, ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్టను చేయడం జరిగింది. ఆరు సంవత్సరాల క్రితం భక్త గణపతి విగ్రహ ప్రతిష్ట కోసం అనంతకు రావడం జరిగింది అన్నారు. దేశ పర్యటనలో ఉన్న మాకు అనంతకు రావడం అమ్మవారి ప్రేరణ వల్లే జరిగింది. అది ఒక రోజు కాకుండా రెండు రోజులు అనంతలోనే ఉండడం అమ్మవారి సంకల్పం. అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా మన ధర్మాలను సంస్కృతిని తెలియజేస్తాయి. మా గురువుగారు అనంతకు విచ్చేసినప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శనివారం అష్టావధాన కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజులపాటు శంకరమఠంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ వచ్చి జగద్గురు శంకరాచార్యుల కృపకు, మా గురువు ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. రాత్రి 8:30కు చంద్రమౌళీశ్వర స్వామి పూజలను నిర్వహించారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులకు ఇఫ్తార్ విందు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రభుత్వ వైద్యులు నేతృత్వంలో నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి వైద్యులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రామస్వామి నాయక్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత, డాక్టర్ గౌస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం.. మత సామరస్యానికి ప్రతీకగా అనంతపురం సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అన్నారు. సాటి మానవుల ఆకలిబాధలు తెలుసుకోవడమే రంజాన్ ఉద్దేశ్యమన్నారు. అనంతపురం లోని ఐ.ఎం.ఏ హాలులో శుక్రవారం రాత్రి వైద్యులు, వైద్య విద్యార్థులకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని డిప్యూటీ ఆర్.ఎం.ఓలు డాక్టర్ హేమలత, పద్మజ ఆధ్వర్యంలో మహిళా వైద్యాధికారులు డాక్టర్ చల్లా నీలిమా, డాక్టర్ విజయకుమారి, డాక్టర్ లెక్కల శ్రీదేవి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రమాబాయి, డాక్టర్ శారద, డాక్టర్ సునీత కలసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మాణిక్యరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ముస్లింలందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్నదే రోజా ఉద్దేశమని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆకలిబాధ తెలియాలన్న ఉద్దేశ్యంతోనే తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు కఠోరమైన ఉపవాసం అమలు చేసినట్లు విచారించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత మాట్లాడారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వైద్యులు, వైద్య విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. దివ్య ఖురాన్ అవతరించిన మాసం కాబట్టి ముస్లింలు పవిత్రంగా భావిస్తారన్నారు. క్రమదీక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ ప్రాముఖ్యతగా పేర్కొన్నారు. రంజాన్ మాసమంతా ఆధ్యాత్మిక భావనతో నిండి ఉంటుందన్నారు.

# ఫ్యాను గుర్తుకే మన ఓటు

### -మరోసారి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఆశీర్వదించండి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఫ్యాను గుర్తుకే మన ఓటు మరోసారి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఆశీర్వదించండి అంటూ మాది మున్సిపల్ వైఫ్ చైర్మన్ జాన్సన్, వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రసాద్, వార్డ్ ఇంచార్జ్ నాగభూషణం కలిసి పట్టణంలోని 35 వార్డులో శుక్రవారం పర్యటించారు. వార్డ్ లో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చి జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణతోనే మానవ మనుగడ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** నీటి సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించుకునేందుకు ముందడుగు వేయాలని రాయదుర్గం రైతు రక్షణా వేదిక వ్యవస్థాపకులు, న్యాయవాది గౌని ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రస్తుత వేసవి కాలంలో ఎప్పుడూ లేనంతగా ఎండలు మండిపోతున్నాయి, భూగర్భ జలాలు అడుగంటి పోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఫిబ్రవరి నుండి విపరీతమైన ఎండలు (ఎల్ నినో), అదేవిధంగా జూన్లో విపరీతమైన వర్షాలు (లా నినా) రానున్నాయి. వాతావరణంలో జరిగే మార్పుల వలన ఈ ఎల్ నినో, లా నినాకు సంబంధించిన మార్పులు జరుగుతోంది. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలి. నీటి యొక్క అవసరం వర్షాలు లేక పంటలు కోల్పోయిన రైతులకు, ఎండలో కష్టపడి పని చేసే కార్మికులకు తెలుస్తుందన్నారు కానీ ప్రస్తుత కాలంలో చాలామంది నీటిని ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియక వృధా చేస్తున్నారు. అదేవిధంగా కాలువల ద్వారా పంట పొలాలకు వచ్చే సాగునీటిని సరైన సమయానికి సక్రమంగా వినియోగించకోలేక కొందరు రైతుల ఇబ్బందులు పడుతున్నారు. పంటలు పండించిన రైతులకు పంట చేతికొచ్చే సమయంలో నీటి తడులు లేక పంటలు ఎండిపోయినప్పుడు ఆ రైతుల ఇంతకాలం పడిన కష్టం వృధా అవుతుంది. ఇప్పటికైనా ప్రజలు రైతులు నీటి యొక్క ఆవశ్యకతను గుర్తించి, నీరు వృధా చేయకుండా, అవసరం మేరకు నీటిని వినియోగించుకుంటూ, నీటిని సం రక్షించుకునేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికైనా ప్రజలంతా తాగునీటిని సంరక్షించుకుంటూ, సాగునీటి సాధనకై పోరాటం చేయాలని గౌని ప్రతాప్ రెడ్డి, న్యాయవాది, రాయదుర్గం రైతు రక్షణా వేదిక వ్యవస్థాపకులు కోరుతున్నారు.

### సంక్షేమం, అభివృద్ధి పాలన కావాలంటే

# వైఎస్సార్సీపీకి పట్టం కట్టండి

### చుట్టపు చూపు పయ్యావుల కేశవ్‌కు బుద్ధి చెప్పండి

### టీడీపీ నేతల మోసపు మాటలు నమ్మవద్దు

### రామసాగరం ఎన్నికల ప్రచారంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై. విశ్వేశ్వరరెడ్డి, శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పాలన కావాలంటే వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని మరల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ప్రజలను కోరారు. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో ఇంటింటికి విశ్వన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత బూదిగుమ్మ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులకు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. హారతులు పట్టారు. అనంతరం ప్రచార రథం పై వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలి లో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే గా గెలిచి ఐదేళ్ల పాటు జనాలని గాలికొదిలేసి ఇప్పుడు ఎన్నికలనగానే ప్రజల పై ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తున్నాడని విమర్శించారు. కరోన సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఈయన బయటకు కూడా రాలేదన్నారు. పయ్యావుల కేశవ్ కు ప్రజల క్షేమం పట్టదు, వారి బాగోగులు పట్టవు కేవలం పదవి కాంక్ష తప్ప వేరే ధ్యాస లేదన్నారు. అసలు ప్రజలకు ఏమి చేశావని ఓట్లు అడుగుతున్నావు కేశవ్ అని ప్రశ్నించారు. అదే విదంగా గత చంద్రబాబు ప్రభుత్వానికి ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాని ప్రజలు గుర్తించాలన్నారు. నాడు చంద్రబాబు మహిళలకు డ్వాక్రా రుణమాఫీ, రైతులకు రుణమాఫీ వంటి అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచాడన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో వైస్సార్ ఆసరా, అమ్మవడి, చేయూత, రైతు భరోసా,వాహన మిత్ర, ప్రభుత్వ బడుల్లో నాడు- నేడు, గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల గడప వద్దకే అందించాడన్నారు. మ్యానిఫెస్టోలో హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. గడిచిన నాలుగేళ్ళలో ఒక్క రామసాగరం గ్రామంలో రూ.16 కోట్లు అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని వెల్లడించారు. ఒక హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఈ రోజు జీడిపల్లి చుట్టుపక్కల గ్రామలన్ని కొనసీమను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇదంతా దివంగత మహానేత వైఎస్సార్ చలువే అన్నారు. ఇంత మంచి చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మమత, ఎంపిపి పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, కన్వీనర్ మచ్చన్న, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, పార్టీ ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, వ్యవసాయ సంఘం మండల అధ్యక్షుడు ముత్యాలరెడ్డి, రామసాగరం సర్పంచ్ రామకృష్ణమ్మ, ఎంపీటీసీ వీర బొమ్మన్న, నాయకులు గోవిందురెడ్డి, జయరామ్ రెడ్డి, తిమ్మారెడ్డి, కేశవరెడ్డి, రమేష్, ఉమ్మన్న, దేవి, దొనసింహ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కర్ణాకర్, తిమ్మారెడ్డి, పూలు ప్రసాద్, బాబు రెడ్డి,సర్పంచులు రామి రెడ్డి, రుద్రానంద, రమేష్ ఎంపీటీసీలు ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన సందోహంతో టీడీపీ ప్రచారం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి గారు టీడీపీ కార్యనిర్వాహక కార్య దర్శి రామలింగారెడ్డి జిల్లా అధికా ర ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్



బాబు గారి ఆధ్వర్యంలో బండారు శ్రావణి శ్రీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయతీ లోని చేపల కాలనీ లోను, ఊర్లో ను ఇంటి ఇంటి దగ్గరకు వెళ్లి టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి గారికి ఓటు వేసి వేపించి గెలిపించాలి అని కోరిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ,టీడీపీ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్ ,మాజీ ఎంపీపీ, మాజీ జెడ్ పి టి సి, ఎంపీటీసీలు , సర్పంచులు, టీడిపి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి విరాళం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈతోడులో నూత నంగా నిర్మిస్తున్న సీతా రామ ఆలయానికి పారిశ్రామిక వేత్త, వైఎస్ఆర్సీపీ నాయకులు ఎంజీ రెడ్డి రూ. 1,00,116 విరాళాన్ని అందించారు. ఆ మొత్తాన్ని శు క్రవారం ఎంజీ రెడ్డి టీమ్



సభ్యుడు సమర సింహ రెడ్డి చేత ఆలయ కమిటీ సభ్యు లకు అందజేయిం చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద, రిటైర్డ్ వీఆర్ఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కనసా నివారి పల్లి కి చెందిన నరసింహారెడ్డి, నరస మ్మ కుమారుడైన పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి పలు సేవా కార్య క్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందా రని తెలిపారు. కార్య క్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు జనార్ధన రెడ్డి, ఏం. విశ్వనా థరెడ్డి, కే రెడ్డప్ప రెడ్డి, ఎం. చంద్రమోహన్, జనార్దన్ రెడ్డి, నర్సిరెడ్డి, నరసిం హులు, రామ్మో హన్ రెడ్డి ,రమణారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, ఓబుల రెడ్డి, పూజారి శ్రీనివాసరావు పాల్గొ న్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధి లోని 23 వార్డ్ లోని వలి అల్లా మసీద్ మజీ దులో ఏర్పాటుచేసిన ఇఫ్తియార్ లో వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్య ర్థి బిఎస్ మక్బూల్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సంద ర్భంగా



ఉదయం దాదా పు 5 గంటల నుండి రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవాస దీక్షల విర మించిన అనంతరం మసీదులో నిర్వహిం చిన రోజువారి ప్రార్థన లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్ ఎమ్ డీ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయ కులు పరికి సాధిక్ భాష, సాదత్ అలీ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక వైఎ స్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన వైద్యులకు ఘన సన్మానం

శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పని చేస్తున్న వైద్య సిబ్బంది పలువురు పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రకళ( గైనకాలజిస్ట్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిహెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ హాజరయ్యారు. జనరల్ సర్జన్ డాక్టర్ రమణ నాయక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పై జిల్లా కేంద్రంలోని జి జి హెచ్ కు వెళ్లారు. మత్తుమందు డాక్టర్ అజేంద్ర గుంతకల్లుకు. జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్ గా రాయదుర్గం. సావిత్రమ్మ ఎఫ్ ఎన్ ఓ.. ఓటి టెక్నీషియన్ గా తాడిపత్రి. పదోన్నతి పై వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రవీణ్ .డాక్టర్ జగదీష్. డాక్టర్ రమ్య. డాక్టర్ టిప్పు సుల్తాన్. హెడ్ నర్స్ వరలక్ష్మి. ఫార్మా సిస్ట్ ఉమా. ఇతర వైద్య సిబ్బంది ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ డాక్టర్ శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతపర్చండి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వచ్చే నెల 3వ తేదీన సీజర్స్ అంశంపై సి.ఎస్, డిజిపిలతో భారత ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎలక్ట్రా నిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృత స్థాయిలో మెరుగు పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శ్రీ సత్య సాయిజిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీజర్స్ అంశంపై ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధులోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్టపర్చాలన్నారు. ప్రతి సరిహ ద్దు చెక్ పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్సు టీమ్ ను ఉంచాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిం చాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో నున్న నేపథ్యంలో



రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటు వంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పని సరిగా పొందాల్సి ఉందన్నారు. అయితే నేరుగా గానీ, ఎన్కోర్ (Encore) పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతు లను మంజూరు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి దురటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దురదృష్టవ శాత్తు ఎటువంటి దురటనలు జరిగినా తక్షణమే తగు చర్య తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబంధించిన వాస్తవ నివేదికను వెంటనే తమకు పంపాలని ఆదేశించారు.

ఓటర్ల జాబితా నుండి పేర్ల తొలగింపుకు సంబందించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్-7 లను మరియు వివరాలను సరిదిద్దేందుకు సంబందించి పెండింగ్ లో నున్న ఫార్మ్-8 లను చట్టబద్దమైన విదానంలో ఈ నెల 26 లోపుగా పరిష్కరించాలని ఆదేశించా రు. నూతన ఓటర్ల నమోదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని, క్రమ పద్దతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫార్మ్-6 లను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజూ తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ఈ నివేదికలు పంపే విషయంలో ఏమాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్య రేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దుద్దుకుంట సమక్షంలో వైకాపాలో చేరిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు పంచా యతీ, గాజుగుంటపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీకి చెందిన 30 కుటుం బాల వారు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి సమ క్షంలో టిడిపిని వీడి వైకాపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి వైకాపా కండువా లా తో సాధారణంగా ఆహ్వానించారు. ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు మెచ్చి వైకాపాలు చేరు తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి అభయమి చ్చారు. జగనన్న ముఖ్యమంత్రిగా మరొకసారి గెలిస్తే నే ఈ రాష్ట్రానికి అభి వృద్ధి సంపూర్ణంగా జరుగుతుందని ఆయ న తెలిపారు. మోసపు మాటలు చెప్పి తెలుగు దేశం అధికారంలోకి రావడానికి కుటీల ప్రయత్నం చేస్తుందని, వారి మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన వారికి దిశ, నిర్దేశం చేశారు. మీకు అన్నివేళలా అందుబా టులో ఉంటానని, మీ సమస్యల్లో పాలు పంచుకుంటానని గ్రామస్తు లకు ధైర్యం చెప్పారు. పార్టీలోకి చేరినవారు. శ్రీనివా సులు, రామప్ప, ఎల్లప్ప, ఓగేటి శ్రీనివాసులు, మల్లప్ప, ఆంజనేయులు,



చలపతి, ఆదినారా యణ, వారితోపాటు పలు కుటుంబాలు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో, కన్వీనర్ రాజు నాయుడు, సర్పంచ్ చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, స్థానిక నాయకులు డీలర్ భయపరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అగ్రి బోర్డు చైర్మన్, లక్ష్మిరెడ్డి, చౌటుకుంటపల్లి భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డ వైసిపి నాయకు డు సుధాకర్ రెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే రఫీ కుటుంబ సభ్యులను మాట్లాడారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించండి

### - ఇంటింటా ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదాదేవి

**కదిరి, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేయడంతో పాటు చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదదేవి విమ ర్శించారు. శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28వ వార్డులో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవి కొనసాగిం చారు. కార్యక్రమానికి విచ్చేసిన యశోద దేవికి టిడిపి నాయ కులు పుష్పగుచ్చాలు అందజేస్తూ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల కరపత్రాలను అంద జేస్తూ ప్రచార కార్య క్రమాన్ని కొనసాగిం చారు. వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి కనిపి స్తోందని,



వైసిపి ప్రభుత్వం లో అభివృ ద్ధి శూన్యమని విమ ర్శించారు. ప్రజాసేవకే అంకితమైన కందికున్ ట వెంకట ప్రసాద్ కుటుంబాన్ని ఆదరిం చాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతా శీనా, చంద్రశేఖర్, మస్తాన్, ఆయూబ్ ఖాన్, నాగ, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# హిందూపురం ఎంపీ టికెట్టు పార్థసారథికి కేటాయింపు





**-సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తేదేపా హిందూపురం ఎంపీ అభ్యర్థిగా అధికారికంగా పార్థసారథి పేరు ప్రకటించడంతో తేదేపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్థసారథిపై నమ్మకంతో అధిష్టానం ఎంపీ టికెట్టు కేటాయించడం ఆనందదాయకమని తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పార్థసారథిని అత్యధిక మేజార్టీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి దేవా నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, పాలసముద్రం మనోహర్, బెల్లాలచంద్ర, ఫిరోజ్‌బాషా, శ్రీధర్, వేణుగోపాల్, శ్రీనివాసులు, నరసింహప్ప, శ్రీనివాసులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానులు, టిడిపి నాయకుల సంబరాలు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంటు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బి కే పార్థసారథి ఎన్నికైన సందర్భంగా పెనుకొండ పట్టణంలో ఉన్న శ్రీ సత్యసాయి జిల్లా కార్యాలయంలో బి కే పార్థసారథి అభిమానులు, టిడిపి నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బి కే పార్థసారథికి హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించడం హర్షదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ కన్వీనర్ రవి శంకర్, మండల కన్వీనర్లు సిద్దయ్య, నరహరి, జివిపి నాయుడు, కేశవయ్య, చిన్న వెంకటరాముడు, లక్ష్మీనారాయణ రెడ్డి, హుజూర్, సుబ్బరాయుడు, గుట్టూరు నాగరాజు, రియాజ్, వర ప్రసాద్, కొండాపురం శంకర్, బెల్లం శివశంకర్, బోయ గాయత్రి, నాగేంద్ర, అంద్రూస్, గోనిపేట వెంకటేష్, కెవన్ అశ్వర్థ నారాయణ, అశ్వర్థ, నాగేంద్ర, దోని లక్ష్మీనారాయణ, రాము, సాదిక్, దాదా బాష, షిప్ ఫారం చంద్ర, కోగిర నాగేంద్ర, కొండాపురం జగదీష్, ఈశ్వరయ్య, నవీన్, షబ్బీర్, హరీష్, వేణు, నరసింహులు, నంజప్ప, క్రిష్టప్ప, నాగప్ప, మనోహర్, కసప్ప, కోగిర సూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై దాడులు

**- మునిసిపల్ అధికారులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అంజుమాని సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో మున్సిపల్ కమిష నర్ రామ్కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్లు శాంక్షన్ కేశవ లతోపాటు శానిటరీ కార్యదర్శులు ప్లాస్టిక్ వినియోగముపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 170 కేజీల ప్లాస్టిక్కు సీజ్ చేసి 26 వేల రూపాయలను జరిమానా విధించడం జరిగిందని శానిటరీ ఇన్స్పెక్టర్లు తెలిపారు. అనంతరం శంషాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు హెూల్సేల్ రిటైల్ షాపులలో ప్లాస్టిక్కు అమ్మ రాదని, అలా అమ్మితే జరిమానా తో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. కావున ప్రజలు కూడా ప్లాస్టిక్ నియంత్రణపై సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు.

## కిడ్నీ బాధితురాలుకు ఆర్థిక సహాయం

**- తారక్ చేయూత ట్రస్ట్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన షర్మిల (21 సంవత్సరాలు) గత 19 నెలలుగా రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్పై జీవన పోరాటం సాగిస్తోంది. ప్రభుత్వ పెన్షన్ కూడా నెలవారి వైద్యానికి సరిపోవటం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వీరి పరిస్థితిని స్థానికులు తారక్ చేత ట్రస్ట్ వారికి సమాచారాన్ని అందించారు. తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకులు రామాంజి హుటాహుటిన దాత అయిన ఎర్రజోడు లోకేష్ దృష్టికి తీసుకొని పోగా, దాత తనవంతుగా షర్మిలా కుటుంబానికి మూడు వేల రూపాయలు విలువగల నిత్యావసర సరుకులతో పాటు ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. దీంతో తారక్ చేయుట ట్రస్ట్ తరఫున వారి ఇంటికి వెళ్లి వాటిని అందజేశారు. బాధిత కుటుంబీకులు దాత లోకేష్ కు, తారక్ చైత ట్రస్ట్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకి, సహకార దర్శి రమేష్, కోశాధికారి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి తుకారాం తోపాటు వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో మహిళా పోలీసులు కీలక పాత్ర వహించాలి

**- డి.ఎస్.పి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించాలని డిఎస్పి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని గాంధీ నగర్ లో గల మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ధర్మవరం సబ్ డివిజన్లోని సచివాలయ మహిళా పోలీసులకు వర్క్ షాపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, దిశా డి.ఎస్.పి శ్రీనివాసులు, దిశా డిఎస్పి విక్రమ్ పాల్గొన్నారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసులతోపాటు దిశా డిఎస్పీలు, ఆర్డీవో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా విజయవంతంగా నడవాలి అంటే మహిళా పోలీసులు తమ విధులను బాధ్యతతో కూడిన విధంగా పనిచేయాలని తెలిపారు. ప్రతి మహిళా పోలీస్ నిజాయితీగా నిబద్ధతగా పనిచేసినప్పుడే ఎన్నికలు విజయవంతం అవుతాయని తెలిపారు. మహిళా పోలీసులు తమకు సంబంధించినటువంటి వార్డులు, గ్రామాలలో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరిగిన, ఏవైనా చిన్నపాటి గొడవలకు ఆస్కారం ఉన్న, వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తప్పక చేరవేయాలని తెలిపారు. చిన్నపాటి సమస్యలే ఎన్నికల్లో రాజకీయ గొడవలకు దారితీస్తాయి అన్న విషయాన్ని అందరూ తప్పక గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. అలాంటి ఘటనను ముందుగానే మహిళా పోలీసులు గుర్తించాలని తెలిపారు. ఏ పార్టీ వారైనా ప్రలోభాలకు గురిచేసిన వారిపై సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అందరి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఉన్నతాధికారులు సూచించిన వాటిని తప్పకుండా పాటించి ఎన్నికల నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ ఎటువంటి పొరపాటు జరిగిన ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే వారిపైన ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, టూ టౌన్ సిఐ అశోక్ కుమార్, ధర్మవరం రూరల్ ఎస్సై నరేందర్, టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, బత్తలపల్లి ఎస్సై శ్రీనివాస్, డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిఐలు, పోలీస్ సిబ్బంది, వార్డు, గ్రామాల సచివాలయాల మహిళా పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం గణితం ప్రశ్నాపత్రంకు పరీక్ష నిర్వహించారు. గోరంట్ల మండలంలోని 1304 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా రెండవ రోజు 1233 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాయగా 71 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి గోరంట్ల లోని పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని ఎవరైనా మాస్ కాపీయింగ్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతంగా పది పరీక్షలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద నీటి సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం కల్పించారు. అయితే మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 256 మంది, శ్రీ చైతన్య ఏ సెంటర్లో 250మంది విద్యార్థులు, శ్రీ చైతన్య బి సెంటర్లో 107 మంది విద్యార్థులు, న్యూ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 298మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 118 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 255 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుంది.

## ఆర్డీటి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయాలి

**-ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు గుజ్జల సురేష్**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ఆర్డీటి ఎఫ్. సి. ఆర్. ఏ రెన్యూవల్ చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా యస్సి, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు గుజ్జల సురేష్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పేదలకు విధ్య, వైద్యం ఉచితంగా అందించాలని ఉద్దేశంతో విన్సంట్ పెర్రర్ గారు ఆర్ డీ టీ సంస్థను స్థాపించారన్నారు. గత 5 దశాబ్దాల నుండీ వేల మందికి విద్య, వైద్యం ఉచితంగా అందించిన ఘనత ఆర్డిటి ది.విదేశాల నుంచి దాతలు అందిస్తున్న విరాళాల సేకరణ కు అణువుగా ఎఫ్ సి ఆర్ ఏ (పారిన్ కాంట్రాభ్యుటరి రెగ్యులేటరీ యాక్ట్ ) ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రెన్యూవల్ చేయాలనీ డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసే కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యూవల్ చేయకుండా ఆపడం దారుణం అన్నారు.రాయలసీమ తో పాటు తెలంగాణ లో కూడా సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.

## అనూష పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్** తాడపత్రి పట్టణానికి చెందిన అనూషపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు. శుక్రవారం కౌన్సిలర్ తల్లి సావిత్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేశామని తెలిపారు. కౌన్సిలర్ మల్లికార్జున పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించి కేసులో ఇరికించినట్లు కౌన్సిలర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదయింది. తప్పుడు నివేదికలతో తప్పుడు ఆరోపణలు చేస్తూ కౌన్సిలర్ ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేసి కేసు పెట్టడం జరిగిందని దీంతో కౌన్సిలర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. కౌన్సిలర్ మల్లికార్జున పై ప్రేమించి మోసం చేశాడని తప్పుడు ఫిర్యాదు చేయడమే కాకుండా అబార్షన్ చేయించినట్లు ఆమె ఇష్టానుసారంగా ఫిర్యాదు చేసిందని దీంతో కౌన్సిలర్ తల్లి పోలీసులను ఆశ్రయించి తగిన ఆధారాలతో రుజువు చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా తన కుమారుడిపై అసత్య ప్రచారం చేసిందంటూ ఆమె ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడంతో ఆమెపై కేసు నమోదు చేసినట్లు తాడపత్రి పోలీసులు వెల్లడించారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన 40 వైసీపీ కుటుంబాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమందేపల్లి మండల కేంద్రమునకు చెందిన 40 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో చేరారు. వారిని సాదరంగా పార్టీ కండువా కప్పి సవితమ్మ పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు గాజుల ప్రతాప్, మనోహర్, బుల్లెట్ వెంకటేశులు, శ్రీనివాసులు, తేజ, నక్కలగుట్టరామచంద్ర, గాజుల నవీన్, రామకృష్ణ, గాజుల హరీష్, కే.రామకృష్ణ, కే.సురేంద్ర చారి, సి జగన్నాథ్ చింతా కేశవ, గాజుల సోమశేఖర్, ఆచారి, హేమంత్ శీల, గాజుల సోమశేఖర్, సుబ్బ ఓబులేసు, అమానుల్లా, జింక బాలు, ఆచారి సూరి నారాయణ చారి, మల్లికార్జున, జింక నాగరాజు, గుడిపల్లి ఆంజనేయులు, రామంజి, బాబు, ఆదిరెడ్డి, గాజుల చంద్ర, అజయ్, తిరుమలేష్ నాయక్, పద్మశాలి సుబ్రహ్మణ్యం, మంగళ మురళి, శ్రీనివాసులు, తేజ, గాజుల ఆంజనేయులు, గాజుల రామాంజనేయులు, వి సోము, ఎస్ లక్ష్మీనారాయణ, గాజుల హరీష్, వి రమేష్, తదితర వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

# బుక్కపట్నంలో టిడిపిలోకి వలసలు

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ కార్యకర్తలు. పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపికి చెందిన సుమారు 271 కుటుంబాలు టీడీపీ లోకి చేరాయి. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,టీడీపీ యువనేత పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో వారు టీడీపీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. మండలంలోని బుచ్చయ్య గారి పల్లి వైసీపీకి చెందిన సుమారు 250 కుటుంబాలు టిడిపిలో చేరాయి. శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో బుచ్చయ్యగారి పల్లికి చెందిన వైసీపీ ముఖ్య నాయకులు భాస్కర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, శివారెడ్డి, విష్ణు, కుళ్లాయప్ప, కేశప్ప, నాగేంద్ర ఓబులేసు, కిష్టప్ప తో పాటు 250 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. అదే విధంగా అబ్దుల్, కొత్తకోట మధు తోపాటు పలువురు టిడిపి కండువా వేసుకొని పార్టీలో చేరారు. ఆమడ గూరు మండలం చినగానిపల్లి చెందిన పలు కుటుంబాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అక్కులప్ప తోపాటు వైసీపీకి చెందిన జయమ్మ, వెంకటలక్ష్మి లక్ష్మీనరసింహ నరసమ్మ నాగరత్నమ్మ వెంకట లక్ష్మమ్మ లక్ష్మీదేవి నాగరాజు లక్ష్మమ్మ కుటుంబాలు టీడీపీలో చేరారు. కొత్త చెరువు మండలం నుంచి వైసీపీ చెందిన అఫ్జల్, అశ్వక్, అబ్దుల్లా, ఆది, గౌతమ్, సాయి కుమార్, చరణ్, గంగప్ప, చలపతి, మధు తో పాటు పలు కుటుంబాలు టిడిపిలోకి చేరారు.



# అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం పట్టివేత

**తాడిమర్రి మేజర్ న్యూస్:** అక్రమంగా గోవాకు చెందిన మద్యాన్ని తరలిస్తూ ఉండగా తాడిమర్రి మండల పోలీసులు శుక్రవారం మద్యాన్ని తరలిస్తున్న వారిని పట్టుకు న్నారు. ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు తాడిమర్రి ఎస్సై ఎం నాగ స్వామి తన సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం దాడితోట వద్ద గల అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుం డగా గోవా రాష్ట్రం నుండి లారీలో రు 1,50,000 విలువ చెసే అక్రమ గోవా మద్యం తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసారు. వారి వద్ద నుండి 110 మ్యాన్షన్ హౌస్ 494 , విస్కీ 240, రమ్ 96 మద్యం బాటిళ్లు మద్యం తరలిస్తున్న లారి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు ధర్మవరం టౌన్ కేతిరెడ్డి కాలనీకి చెందిన షాహిద్ ఖాన్, సింగనమల మండలం కొరివిపల్లికి చెందిన దూదేకుల కుల్లాయి స్వామి, మాలపాటి రవితేజ ఈదుల ముష్టూరు బత్తలపల్లి మండలం, సురేష్, లోచర్ల హరికృష్ణ, కోటం దేవానంద్, వేటూరి రజిని కుమార్, మరి మేకులపల్లి గ్రామానికి చెందిన కమ్మ సురేష్, నీరుగంటి నాగరాజు అని పోలీసులు తెలిపారు. ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు , ముదిగుబ్బ రూరల్ సిఐ కృష్ణం రాజ్ నాయక్ ఎస్సై నాగస్వామి ని సిబ్బందిని అభినధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సూర్యనారాయణ, సత్యనారాయణరాజ్ , విష్ణు , చంద్రశేఖర్ రెడ్డి, గణేష్ , అనిల్, ప్రకాష్ , యాసిన్ లు పాల్గొన్నారు.



# ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆర్డిటి ఎఫ్సి ఆర్ఏ నీ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వెంటనే రెన్యు వల్ చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్ నాయక్ గంగులయ్యలు పేర్కొ న్నారు..తెలుగు రాష్ట్రా ల్లో నిరుపేదలకు దాదా పుగా 50 సంవత్సరా లుగా అనేక విధాలుగా సేవలందిస్తున్న ఆర్డిటి సమస్తవిదేశాల నుంచి దాతలు సహకారం తోఅందిస్తున్న విరాళాలు సేకరణ తో అనునిత్యం పేదల పక్షాన బడుగు బలహీనవర్గాల ను అభివృద్ధి లక్ష్యంతో గ్రామీణ ప్రాంతం తోపాటు అనేక గ్రామా లలో పాఠశాలలు నిరుపేదలకువైద్య సేవలు అందిస్తున్న దేశం కానీ దేశం నుంచి ఇక్కడికి వచ్చిఆర్డిటి సమస్త పనిచేస్తూ ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డిటి రెన్యువల్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రెన్యువల్ చేయనిఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆర్టిటి సమస్త ద్వారా ప్రత్యేకంగా పరోక్షంగా సమారు వేలాదిమంది ఉద్యోగస్తులు ఆధా రపడి జీవిస్తున్నారు. కాబట్టి ఆర్డిటి సమస్త వెంటనే పునర్దరిం చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# చలివేంద్రం ఏర్పాటు..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నారప్పగారిపల్లి గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు, రెడ్డిపల్లి మహేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు కలిసి వేసవి దృష్టిలో ఉంచుకొని తమ గ్రామంలో చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుమ్మలకుంట్లపల్లి, బసప్ప గారిపల్లి, వెంకటాపురం, తో పాటు ఇతర గ్రామస్తు లు వారి పనుల మీద, మండల కేంద్రానికి వస్తుంటారు. అందులో భాగంగా చలివేంద్రం ద్వారా తాగునీటి సౌకర్యాన్ని అందిస్తు న్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రయాణికులకు వేసవిలో తాగునీరు అందిస్తున్నట్లు వారు తెలిపారు.



# ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించండి

**మడకశిర మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు మడక శిర నియోజకవర్గంలో ప్రశాంతంగా జరగడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశులు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభకు, పార్లమెంటు స్థానానికి ఐదవ విడతలో మన రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ప్రచార వాహనాలకు, ర్యాలీలు బహిరంగ సభలు నిర్వహించడానికి ముందుగా రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి పొంది నిర్వహించుకోవాలని సూచించారు. అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించితే ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ కూడా ప్రచారాల్లో పాల్గొనకూడదని తెలియజేశారు. పట్టణ, గ్రామాలలో నివాసం ఉన్న భవనాల పైన పార్టీల జెండాలను ఉంచాలనుకుంటే వారు భవన యజమానితో పాటు ఆరో అనుమతి సైతం తప్పనిసరిగా పొందాలని అలా పొందకుండా జెండాలు ఉంచితే ఎన్నికల కోడ్ కింద వాటిని తొలగించి చర్యలు చేపడతామన్నారు. సచివాలయాల్లో వివిధ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయు సమయంలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా ఉండాలని అలా ఉన్న వాటిని జారీ చేస్తే సంబంధిత ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఎన్నికల నిర్వహణ కోసం నియోజకవర్గ వ్యాప్తంగా 237 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికల నియమావళిని అమలు చేయడానికి మండల స్థాయిలో ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.



# మీ ఓటు..మీ భవిష్యత్తు అవగాహన కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ పులివెందుల రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో శుక్రవారం విద్యా ర్థులతో ఎన్నికల ప్రక్రియ ( ఓటరు రిజిస్ట్రేషన్, ఓటర్ భాగస్వామ్యం) పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధి కారులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గుర్తింపు కార్డు పొందాలని, విద్యా ర్థులు గ్రామాల్లో ఎన్ని కల ప్రక్రియలో భాగ స్వాములు కావాలని, డెమోక్రసీ గదుల ద్వారా ప్రజాస్వామ్యం పై అవగాహన పెంచు కోవాలన్నారు. ఓటరు అక్షరాశ్యత క్లబ్ లు, పాఠశాల ల ద్వారా ఓటుహక్కు విని యోగం పై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి శివరంగప్రసాద్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్వీప్ సోషల్ మీడియా నోడ ల్ అధికారి అబ్దుల్ ఖయూమ్ ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యు ట్యూబ్ లాంటి సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ ద్వారా స్వీప్ కార్యక్రమాలను వీక్షిం చాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే వివిధ యాప్స్ ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, సాక్షం పై బి.జ్యోష్ణ స్వీప్ మెంబర్ వివరించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ సభ్యులు ఆంజ నప్ప, కళాశాల ప్రిన్సిపాల్ డా. యం నారాయణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీరామ విగ్రహ ప్రతిష్టలో దుద్దుకుంట కిషన్ రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సున్నంపల్లి గ్రామం లో శుక్రవారం జరి గిన శ్రీరాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తన యుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి విగ్రహ ప్రతిష్టలు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ ఏడాదిలో వర్షాలు బాగా పడి రైతులు, ప్రజలు సుఖసంతోషాలుగా ఉండాలని, ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తోపా టు వైకాపా నాయ ుకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా సంపంగి గోవర్ధన్

కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా కదిరి పట్టణానికి చెందిన నియమిస్తూ వైసిపి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పార్టీ తన సేవలను గుర్తించి తనను రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియ మించడం జరిగిందని తెలిపారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకులకు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు.



# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరి బాయి గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ శోభా సువర్ణమ్మ పరిశీలించారు. అక్కడి వసతులపై ఆరాతీసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలన్నారు. తహసిల్దార్ వెంట విఆర్ఓ మనోహర పాల్గొన్నారు.



# వైఎస్ఆర్సిపిలో చేరిక..

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ఉస్తినపల్లి గ్రామానికి చెందిన 20 కుటుం బాల ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ ఆయన కార్యాల యంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం చూడకుండా రాజకీయ పార్టీలకతీతంగా సీఎం జగనన్న అందించిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారి పార్టీ లో చేరారు అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవడానికి కృషి చేయాలని వారిని కోరారు. పార్టీలో చేరిన వారిలో హుస్సేన్ పేరా, ఖాదర్ బాషా, నజీర్, రమేష్ బాబు, హుస్సేన్ బాషా, షాజహాన్, ముస్తఫా, మహమ్మద్ రఫీ, లతీఫ్ బాషా, తదితరులు ఉన్నారు.



# క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో వైద్య శాఖ కార్యాలయం నుండి తెలుగు తల్లి విగ్రహం దాకా క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈనెల 24 న జరగబోవు “”ప్రపంచ క్షయ వ్యాధి దినం “సందర్భంగా ఈ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్షయ వ్యాధి నిర్మూలన కొరకు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి క్షయ వ్యాధి నిర్మూలన కోసం అంకితభావంతో పనిచేయాలని , ప్రజలలో క్షయ వ్యాధిపై ఉన్న అనుమానాలు ,అపోహాలు, భయాలను ,పోగొట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నిర్మూలన కోసం అందించే వైద్య సేవలు.పారితోషికం మొదలగు సౌకర్యాలను గూర్చి వ్యాధిగ్రస్తులకు తెలియపరచాలని. అలాగే ప్రభుత్వాసుపత్రులందు ఉచిత మందులు పరీక్షలు అందించబడుతుందని ప్రజలకు తెలపాలని ఎవరికైనా క్షయ వ్యాధి లక్షణాలు అయినా రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, గళ్ళపడడం, జ్వరము , బరువు తగ్గటం ,ఆకలి మందగించడం, ఉమ్మిలో రక్తం పడడం మొదలగు లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలోని డాక్టర్ను




సంప్రదించి పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారించుకున్న తర్వాత ఉచిత మందులు అందించబడతాయని తెలిపారు, అంతేకాక అధునాతనమైన సిబి నాట్ , ఆర్టిపిసిఆర్ తో పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు అంతే కాక ప్రత్యక్ష పర్యవేక్షణలో డాట్స్ ద్వారా మందులు అందించబడుతుందని తెలిపారు ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు క్షయ వ్యాధిగ్ర స్తునికి మందులు మింగించిన పర్యవేక్షకులకు వెయ్యి రూపాయలు అందించబడుతుందని తెలిపా రు. అలాగే క్షయ వ్యాధిగ్రస్తులకు కూడా నెలకు 500 రూపాయలు ప్రకారం ,ప్రజలలోని క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించిన వారికి 500 పారితో షికము , ప్రైవేటు వైద్యులు చేయవ్యాధిగ్రస్తుని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపినందుకు 500 పారితోషకము అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుష్టు ఎయిడ్స్ , టీవీ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత ,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు ,ఆర్డిటి సమస్త హెల్త్ డైరెక్టర్ సిరప్ప ,పలమనాలజిస్ట్ డాక్టర్ సుధింద్ర, , డిప్యూటీ డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్ , క్షయ విభాగం సిబ్బంది శ్రావణి, మహేష్, నాగమణి ,ఓబిరెడ్డి ,చంద్రవెాహన్ శ్రీధర్ బాబు ,శ్రీనివాస్ రెడ్డి, హెచ్ ఈ ఓ. సత్యనారాయణ, హెచ్ఈ వెంకటేష్. పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## ‘పది’ మ్యాథ్స్ పరీక్షకు 34019 మంది హాజరు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మ్యాథమెటిక్స్ పరీక్షకు 37,293 మంది హాజరు కావాల్సి ఉండగా 34,019 మంది హాజరు కాగా 3274 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. లెక్కల పరీక్షలు కావడంతో వివిధ రూట్లో ఫ్లైయింగ్ స్క్వాడ్స్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశాయి. ఓపెన్ స్కూల్ పరీక్షల్లో భాగంగా ఇంటర్మీడియట్ 1349 మంది హాజరు కావాల్సి ఉండగా 1259 మంది హాజరు కాగా 96 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అలాగే ఓపెన్ స్కూల్ పదవ తరగతి 882 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 799 హాజరు కావడంతో 83 మంది గైర్హాజరయ్యారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో ఆయన పర్యటించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని సిబ్బందిని, వైద్యులను




ఆదేశించారు. సకాలంలో స్పందించి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఆయా విభాగాలలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవికాలం నేపథ్యంలో వైరల్ ఫీవర ఇతర వ్యాధి బారిన పడి పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగులు వస్తుంటారని వారికి వెంటనే స్పందించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ లు డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత, సిబ్బంది హరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీవారి హనుమంత ఉత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామి వారు హనుమంత ఉత్సవం పై తిరు వీధులలో భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఆలయంలో ప్రత్యేక పూలతో విశేష అలంకరణ గావించిన తర్వాత శ్రీవారు హనుమంత ఉత్సవం పై ఊరేగనున్నారు. ఉత్సవానికి జొన్న వీరయ్య జొన్న వీరయ్య , జొన్నా శేషయ్య కుటుంబ సభ్యులు ఉభయ దారులగా వ్యవహరిస్తారు.



## టిడిపి ఇన్చార్జ్ కందికుంట విస్తృత ప్రచారం

తలుపుల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవి గెలిపించాలని కోరుతూ శుక్రవారం టిడిపి నియోజకవర్గ కందికుంట వెంకట ప్రసాద్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఉడుములకుర్తి పంచాయతీలోని వెలగని బైలు, సోమ లవాం డ్లపల్లి, ఇందుకూరు పల్లి, చిన్న పల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కందికుంట వెంకట ప్రసాద్ టిడిపి నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానిం చారు. ఎన్ని కల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజల ను త్వరగా.. ఆదర్శ వంతమైన పాలనకు తాము కూడా భాగ స్వామి అవుతావని ప్రజల పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధిక సంఖ్యలో నాయకులు పాల్గొ న్నారు.



## నగరంలో ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- చెత్త సేకరణ క్లాప్ ఆటోలు సమయానికి విధులలో ఉండాలి
- కమిషనర్ వై.మేఘ స్వరూప్

**అనంతపురము కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పారిశుద్యం మెరుగుపరిచేందుకు నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించి, చెత్త సేకరణ వాహనాలకు గృహ వ్యర్థాలను అందించాలని కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. నగరపాలక సంస్థలో మూడవ సర్కిల్ మస్టర్ పాయింట్ ను కమిషనర్ శుక్రవారం ఉదయం 5 :30 గంటలకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు. అక్కడి కార్మికులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు/కార్మికురాలు ఆఫ్ ఫ్రాన్స్ వేసుకొని విధి నిర్వహణలో కష్టపడి కాకుండా, ఇష్టపడి పని చేయాలని కార్మికులకు సకాలంలో వారికి రావలసిన,పనిముట్లుతో సహా, చేతి తొడుగులు, బూట్లు, ఖచ్చితముగా కార్మికులందరూ ఉపయోగించుకోవాలని, కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్నట్లు ఈ సందర్భుముగా తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ



పనుల పర్యవేక్షణలో భాగంగా సాయి నగర్, అశోక్ నగర్, గుల్జార్ పేట, లక్ష్మి నగర్, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ చెత్తను చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. తదుపరి మధ్యాహ్నం నగరంలోని రాంనగర్ నందు గల సిద్దార్థ పార్క్ నందు జరుగుతున్న కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు పార్కు అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు ఇస్తూ అదేవిధముగా పార్కు ముందర గల కల్వర్ట్ పై స్లాబులు పడిపోయి ఉన్న వాటిని గమినించి అందుకు శాశ్విత పరిష్కారం చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు.

# ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ జనసేన పార్టీకే ఇవ్వాలి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరంకు ఎమ్మెల్యే టికెట్ను జనసేన పార్టీకే ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో వైసీపీని గద్దె దించాలంటే తప్పనిసరిగా జనసేనకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ధర్మారంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొంటూ పోరాటాలను చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే జనసేన పార్టీ తరఫున సేవ్ ధర్మవరం అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఆ సమస్యలను పరిష్కరించాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధర్మవరం టికెట్టును టిడిపి బిజెపికి కేటాయిస్తే ఒకరినొకరు ఓడించుకుంటారని పైగా వైసీపీ వ్యతిరేక ఓటు చీల్తాయని తెలిపారు. మరి ఇట్లాంటి సమయంలో వైసీపీ గెలవడం మంచిదా అని వారు ప్రశ్నించారు. కావున ధర్మవరం టికెట్టు జనసేన పార్టీకి ఇస్తే టిడిపి బిజెపి రెండు పార్టీలతో వైశాల్యాలు లేవు అని, తనకు సహకరిస్తారని వారు తెలిపారు. తాను టిడిపికి, బిజెపి లకు వ్యతిరేకము కాదని వారు స్పష్టం చేశారు. కావున చంద్రబాబు నాయుడు పురందేశ్వరి పవన్ కళ్యాణ్ ను మరోసారి ఆలోచించి విచారణ చేపట్టి ధర్మవరం టికెట్టును జనసేన పార్టీకే ఇవ్వాలని వారు తెలిపారు. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటానని వారు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనపు ప్యాకెట్ల పంపిణీ

**- శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్లు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులకు, వారి సహాయకులకు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్యుల చేత, సిస్టర్ల చేతులు మీదుగా భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం దాతల యొక్క సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, వారందరికీ ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు బుట్రాపోతులయ్య కుమారుడు రామకృష్ణ వారు దాతగా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు ఆసుపత్రిలోని రోగులకు చేస్తున్నటువంటి సేవలు మరుపురానివని, సుధీర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఈ భోజనపు ప్యాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని, రోగులకు ఇది వరం లాగా మారడం ఎంతో అదృష్టమని వారు తెలిపారు. అనంతరం డాక్టర్ నజీర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తరఫున శ్రీ సత్యసాయి సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంట్ స్థానం

# బిజెపికి కేటాయించడం ఖాయం

**- పరిపూర్ణానంద స్వామి వెల్లడి**



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలో కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా శ్రీ పీఠం పీఠాధిపతి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన పొత్తుల్లో భాగంగా బిజెపికి 6ఎంపి స్థానాలు కేటాయించడం జరుగుతుందని అందులో హిందూపురం పార్లమెంట్ స్థానం కచ్చితంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు, టిడిపి విడుదల చేసిన ఎంపీ స్థానాల్లో హిందూపూర్ పార్లమెంట్ స్థానం బికే పార్థసారథికి కేటాయించినట్లు వార్త కథనాలు వచ్చాయని అది వారి పార్టీ కున్న నమ్మకం తప్ప ఇందులో తనకు ఎలాంటి నమ్మకం లేదన్నారు, దేశంలో ఎన్నో పార్లమెంట్ స్థానాలు ఉన్నాయని ఆయా స్థానాలకు ఒక్కొక్క పేర్లతో పిలువ పడతారని అయితే హిందూవు అనే నామస్మరణంతో పిలువబడే హిందూపురం అనే పేరుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు, ఈ ప్రాంతానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని అయితే అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాజకీయపరంగా ఎంపీగా పోటీ చేసి గెలుపొందితే అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని హిందూపురం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీచేయాలని సంకల్పించడం జరిగిందన్నారు, ఈ విషయం కేంద్ర రాష్ట్రంలో ఉన్న బిజెపి అధిష్టాన పెద్దలు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు, రాష్ట్ర బిజెపి పెద్దల సూచన మేరకు హిందూపురం ప్రాంతంలో గత రెండు మూడు మాసాలుగా పర్యటించి ఈ యొక్క ప్రాంతము స్థితిగతులను తెలుసుకొని ముందుకు సాగుతున్నానన్నారు, పొత్తులో భాగంగా బిజెపికి ఆరు స్థానాలు ఎక్కడెక్కడ కేటాయించారు అన్న విషయం చర్చల జరిపాల్సి ఉందని అది త్వరలోనే తెలుస్తుందన్నారు, తనతో హిందూపురం పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని దైవ సంకల్పం ఉంటే అది కచ్చితంగా నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు , ఏపీకి ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ఇంకా 25 రోజులు పడుతుందని అంతలోపు శుభవార్త రావడానికి అవకాశం ఉందని ఇది తనకు ఎంతో ప్రాగాడ విశ్వాసం ఉందన్నారు, పార్లమెంట్ స్థానం బిజెపి కి కేటాయిస్తే అది అసెంబ్లీ అభ్యర్థులపై ముస్లిం ప్రభావం చూపే ప్రమాదం ఉందని టిడిపి అనుమానం వ్యక్తం చేస్తుందని విలేకరుల ప్రశ్నించగా దాన్ని ఆయన కొట్టి పారేశారు, సాధారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ, కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనార్టీలు అత్యధిక శాతం అనుకూలంగా ఉంటారని అలాంటి తరుణంలో బిజెపికి కేటాయిస్తే ముస్లిం ప్రభావం ఏ విధంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు, వేలల్లో ఉన్న ముస్లింలు కన్నా లక్షల్లో ఉన్న హిందువులు మనో భావాలు దెబ్బతీసే విధంగా వారు ఆలోచిస్తున్నారంటే వారి అమాయకతత్వమని ఆయన పేర్కొన్నారు , దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల మతాల క తీతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు, దేశంలో ముస్లిం మైనార్టీలు మోడీ సంక్షేమాన్ని అభివృద్ధిని ఆకర్షితులవుతున్నారు, రాబోవు ఎన్నికల్లో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారని తద్వారా దేశం మరింత సుస్థిరంగా అభివృద్ధి అవుతుందని పరిపూర్ణానంద స్వామి తెలిపారు హిందూపురం పార్లమెంటు స్థానం బిజెపి కి కేటాయించడం ఖాయమని అందులో ఎలాంటి సందేహం లేదని తాను బిజెపి ఎంపీగా పోటీ చేస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత

# టిడిపి, జనసేన, బిజెపి కూటమిది

**- సవితమ్మ**

**-సవితమ్మకు ఘన స్వాగతం పలికిన బ్రాహ్మణ పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలో హుస్సేన్ పురం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఈ 5సంవత్సరాల వైసిపి ప్రభుత్వం ఆరాచకాలను తెలియజేసారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని మళ్ళీ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని పెనుకొండ నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలియజేశారు. వైసీపీ నుండి రఘునాథ రెడ్డి, గౌస్ లాజమ్ వైసిపి పార్టీ వీడి తెలుగు దేశం పార్టి లోకి చేరగా వారికి సవితమ్మ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడా కార్యక్రమం పై అవగాహన సదస్సు

**- సిడిపిఓ లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొనుటూరు సెక్టార్ లెవెల్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పోతుకుంట ఆర్ డి టి స్కూల్ నందు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ లక్ష్మి హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ గర్భవతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య విషయంపై పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 23 వరకు కొనసాగుతాయని తెలిపారు. గర్భవతులు, బాలింతలు, పిల్ల తల్లులు, మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అనుకూలమైన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందాలని తెలిపారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు పొందాలని, అప్పుడే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందుతాయని తెలిపారు. సొంత వైద్యం ప్రాణ నష్టం కలిగిస్తుందని తెలిపారు. నాటు వైద్యం జోలికి పోరాదని, ఆర్ఎంపీ డాక్టర్లతో వైద్య చికిత్సలు పొంద రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఏఎన్ఎం శ్యామలమ్మ, గౌతమి ,ఆంజనేయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలీసుల కవాతు



**చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేప థ్యంలో మండల పరిధిలోని న్యామద్దల గ్రామాల్లో సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు. నిర్వహించారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో గ్రామాలలోని ప్రధాన రహదారులలో గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు .ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

# ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ జనసేన పార్టీకే ఇవ్వాలి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరంకు ఎమ్మెల్యే టికెట్ను జనసేన పార్టీకే ఇవ్వాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో వైసీపీని గద్దె దించాలంటే తప్పనిసరిగా జనసేనకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ధర్మారంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొంటూ పోరాటాలను చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే జనసేన పార్టీ తరఫున సేవ్ ధర్మవరం అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఆ సమస్యలను పరిష్కరించాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని వారు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధర్మవరం టికెట్టును టిడిపి బిజెపికి కేటాయిస్తే ఒకరినొకరు ఓడించుకుంటారని పైగా వైసీపీ వ్యతిరేక ఓటు చీల్తాయని తెలిపారు. మరి ఇట్లాంటి సమయంలో వైసీపీ గెలవడం మంచిదా అని వారు ప్రశ్నించారు. కావున ధర్మవరం టికెట్టు జనసేన పార్టీకి ఇస్తే టిడిపి బిజెపి రెండు పార్టీలతో వైశాల్యాలు లేవు అని, తనకు సహకరిస్తారని వారు తెలిపారు. తాను టిడిపికి, బిజెపి లకు వ్యతిరేకము కాదని వారు స్పష్టం చేశారు. కావున చంద్రబాబు నాయుడు పురందేశ్వరి పవన్ కళ్యాణ్ ను మరోసారి ఆలోచించి విచారణ చేపట్టి ధర్మవరం టికెట్టును జనసేన పార్టీకే ఇవ్వాలని వారు తెలిపారు. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటానని వారు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనపు ప్యాకెట్ల పంపిణీ

**- శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్లు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 380 మంది రోగులకు, వారి సహాయకులకు శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో వైద్యుల చేత, సిస్టర్ల చేతులు మీదుగా భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమం దాతల యొక్క సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, వారందరికీ ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు బుట్రాపోతులయ్య కుమారుడు రామకృష్ణ వారు దాతగా నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు ఆసుపత్రిలోని రోగులకు చేస్తున్నటువంటి సేవలు మరువరానివని, సుధీర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఈ భోజనపు ప్యాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని, రోగులకు ఇది వరం లాగా మారడం ఎంతో అదృష్టమని వారు తెలిపారు. అనంతరం డాక్టర్ నజీర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తరఫున శ్రీ సత్యసాయి సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంట్ స్థానం

# బిజెపికి కేటాయించడం ఖాయం

**- పరిపూర్ణానంద స్వామి వెల్లడి**



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలో కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా శ్రీ పీఠం పీఠాధిపతి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన పొత్తుల్లో భాగంగా బిజెపికి 6ఎంపి స్థానాలు కేటాయించడం జరుగుతుందని అందులో హిందూపురం పార్లమెంట్ స్థానం కచ్చితంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు, టిడిపి విడుదల చేసిన ఎంపీ స్థానాల్లో హిందూపూర్ పార్లమెంట్ స్థానం బికే పార్థసారథికి కేటాయించినట్లు వార్త కథనాలు వచ్చాయని అది వారి పార్టీ కున్న నమ్మకం తప్ప ఇందులో తనకు ఎలాంటి నమ్మకం లేదన్నారు, దేశంలో ఎన్నో పార్లమెంట్ స్థానాలు ఉన్నాయని ఆయా స్థానాలకు ఒక్కొక్క పేర్లతో పిలువ పడతారని అయితే హిందూవు అనే నామస్మరణంతో పిలువబడే హిందూపురం అనే పేరుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు, ఈ ప్రాంతానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని అయితే అభివృద్ధి చేయాల్సింది చాలా ఉందని ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాజకీయపరంగా ఎంపీగా పోటీ చేసి గెలుపొందితే అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని హిందూపురం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా పోటీచేయాలని సంకల్పించడం జరిగిందన్నారు, ఈ విషయం కేంద్ర రాష్ట్రంలో ఉన్న బిజెపి అధిష్టాన పెద్దలు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు, రాష్ట్ర బిజెపి పెద్దల సూచన మేరకు హిందూపురం ప్రాంతంలో గత రెండు మూడు మాసాలుగా పర్యటించి ఈ యొక్క ప్రాంతము స్థితిగతులను తెలుసుకొని ముందుకు సాగుతున్నానన్నారు, పొత్తులో భాగంగా బిజెపికి ఆరు స్థానాలు ఎక్కడెక్కడ కేటాయించారు అన్న విషయం చర్చల జరిపాల్సి ఉందని అది త్వరలోనే తెలుస్తుందన్నారు, తనతో హిందూపురం పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని దైవ సంకల్పం ఉంటే అది కచ్చితంగా నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు , ఏపీకి ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ఇంకా 25 రోజులు పడుతుందని అంతలోపు శుభవార్త రావడానికి అవకాశం ఉందని ఇది తనకు ఎంతో ప్రాగాఢ విశ్వాసం ఉందన్నారు, పార్లమెంట్ స్థానం బిజెపి కి కేటాయిస్తే అది అసెంబ్లీ అభ్యర్థులపై ముస్లిం ప్రభావం చూపే ప్రమాదం ఉందని టిడిపి అనుమానం వ్యక్తం చేస్తుందని విలేకరుల ప్రశ్నించగా దాన్ని ఆయన కొట్టి పారేశారు, సాధారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ, కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనార్టీలు అత్యధిక శాతం అనుకూలంగా ఉంటారని అలాంటి తరుణంలో బిజెపికి కేటాయిస్తే ముస్లిం ప్రభావం ఏ విధంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు, వేలల్లో ఉన్న ముస్లింలు కన్నా లక్షల్లో ఉన్న హిందువులు మనో భావాలు దెబ్బతీసే విధంగా వారు ఆలోచిస్తున్నారంటే వారి అమాయకతత్వమని ఆయన పేర్కొన్నారు , దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల మతాల క తీతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు, దేశంలో ముస్లిం మైనార్టీలు మోడీ సంక్షేమాన్ని అభివృద్ధిని ఆకర్షితులవుతున్నారు, రాబోవు ఎన్నికల్లో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారని తద్వారా దేశం మరింత సుస్థిరంగా అభివృద్ధి అవుతుందని పరిపూర్ణానంద స్వామి తెలిపారు హిందూపురం పార్లమెంటు స్థానం బిజెపి కి కేటాయించడం ఖాయమని అందులో ఎలాంటి సందేహం లేదని తాను బిజెపి ఎంపీగా పోటీ చేస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత

# టిడిపి, జనసేన, బిజెపి కూటమిది

**- సవితమ్మ**

**-సవితమ్మకు ఘన స్వాగతం పలికిన బ్రాహ్మణ పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలో హుస్సేన్ పురం మరియు బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఈ 5సంవత్సరాల వైసిపి ప్రభుత్వం ఆరాచకాలను తెలియజేసారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని మళ్ళీ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని పెనుకొండ నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలియజేశారు. వైసీపీ నుండి రఘునాథ రెడ్డి, గౌస్ లాజమ్ వైసిపి పార్టీ వీడి తెలుగు దేశం పార్టీ లోకి చేరగా వారికి సవితమ్మ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడా కార్యక్రమం పై అవగాహన సదస్సు

**- సిడిపిఓ లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొనుటూరు సెక్టార్ లెవెల్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పోతుకుంట ఆర్ డి టి స్కూల్ నందు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ లక్ష్మి హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ గర్భవతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య విషయంపై పలు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 23 వరకు కొనసాగుతాయని తెలిపారు. గర్భవతులు, బాలింతలు, పిల్ల తల్లులు, మంచి పౌష్టిక ఆహారము తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అనుకూలమైన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందాలని తెలిపారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు పొందాలని, అప్పుడే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందుతాయని తెలిపారు. సొంత వైద్యం ప్రాణ నష్టం కలిగిస్తుందని తెలిపారు. నాటు వైద్యం జోలికి పోరాదని, ఆర్ఎంపీ డాక్టర్లతో వైద్య చికిత్సలు పొంద రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఏఎన్ఎం శ్యామలమ్మ, గౌతమి ,ఆంజనేయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

# అనూష పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్** తాడపత్రి పట్టణానికి చెందిన అనూషపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు. శుక్రవారం కౌన్సిలర్ తల్లి సావిత్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేశామని తెలిపారు. కౌన్సిలర్ మల్లికార్జున పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించి కేసులో ఇరికించినట్లు కౌన్సిలర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదయింది. తప్పుడు నివేదికలతో తప్పుడు ఆరోపణలు చేస్తూ కౌన్సిలర్ ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేసి కేసు పెట్టడం జరిగిందని దీంతో కౌన్సిలర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. కౌన్సిలర్ మల్లికార్జున పై ప్రేమించి మోసం చేశాడని తప్పుడు ఫిర్యాదు చేయడమే కాకుండా అబార్షన్ చేయించినట్లు ఆమె ఇష్టానుసారంగా ఫిర్యాదు చేసిందని దీంతో కౌన్సిలర్ తల్లి పోలీసులను ఆశ్రయించి తగిన ఆధారాలతో రుజువు చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా తన కుమారుడిపై అసత్య ప్రచారం చేసిందంటూ ఆమె ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడంతో ఆమెపై కేసు నమోదు చేసినట్లు తాడపత్రి పోలీసులు వెల్లడించారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

హిందూపురం మేజర్ న్యూస్:-హిందూపురం మున్సిపల్ పరిధి లోని కొట్నూర్ గ్రామంలో 3 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాపడిన సునీల్ అనే యువకుడు ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రం మెడికల్ షాప్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ప్రమాదంలో ఇతని తలకు బలమైన గాయాలు తగలడం వల్ల మేధడులో బ్లడ్ సరఫరా నిలిచిపోయి అపస్మారక స్థితిలో ఉన్నారు. ఇతనికి సర్జరీ అత్యవసరమని బెంగళూర్ బాప్టిస్ట్ హాస్పిటల్ లో వారు తెలిపారు. ప్రస్తుతం ఐసియులో ఉన్నాడు. సర్జరీకి రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు.సర్జరీకి అయ్యే ఖర్చు కుటుంబం బరించే స్థితిలో లేరు. అందులో భాగంగా గురువారం కొట్నూర్ గ్రామానికి వెళ్లి సునీల్ కుటుంబాన్ని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి యువనాయకుడు కొల్లకుంట నాగరాజు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అలాగే బెంగళూరు బాప్టిస్ట్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి

హిందూపురం మేజర్ న్యూస్:- ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి గురువారం పట్టణములో సుడిగాలి పర్యటన చేశారు.అందులో భాగంగా టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు విజయ లక్ష్మి కూతురి వివాహానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట తెలుగు మహిళలు వున్నారు. ఇది వరలో వారం రోజుల కిందట పట్టణంలో పలు సంక్షేమ కార్యక్రమాలలో ఆమె పాల్గొన్న సంగతి తెలిసిందే.



# ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త డిసి ఆంజనేయులు జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని ముదిరెడ్డిపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త డిసి ఆంజనేయులు మగ్గాలు స్థాపించి కొన్ని వందల మందికి ఉపాధిని కల్పించారు. గురువారం ఆంజనేయుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ జన్మ దిన వేడుకల ను సేవామందిరం అందుల పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. విద్యా ర్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాళ్లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అందుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడానికి సొంత నిధులతో ఇద్దరు ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించి వాళ్లకు సంవత్సరానికి రూ లక్ష రూపాయలు అయ్యే జీతాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.అదేవిధంగా గతంలో కూడా కొంతమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక



సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంక్ మేనేజర్ సి .శ్రీనివాసులు, రియల్ ఎస్టేట్ ఎల్ఐసి ,శ్రీరామ్ చిట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలను తనిఖీ చేసిన సెక్రెటరీ...

## - విద్యార్థుల పుస్తకాల పరిశీలన..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ రావిరాల మహేష్ కుమార్ శుక్రవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట హిందూపూర్ బాలుర , హిందూపూర్ బాలికల అంబేద్కర్ గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు గురుకులాల డైనింగ్, కిచెన్ని , సరుకుల నాణ్యతను, వండిన ఆహార నాణ్యతను పరిశీలించారు. హాస్టల్ లోని గదులు , బాత్ రూమ్లను పరిశీలించారు. 9,7,5వ తరగతి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి సైన్స్, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. క్యాంపస్ మొత్తం కలియతిరుగుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీటిని, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అలాగే ప్రిన్సిపాల్స్ , డిసిఓ మురళీకృష్ణతో విద్యాసంబంధ కార్యకలాపాల గురించి చర్చించారు. గురుకుల విద్యార్థులు పదవ



తరగతి పరీక్ష ను సందర్శించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా గురుకుల డి సి ఓ, ఏ.మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ మధుసూధన్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.